# ఓటు @ ₹5000



(ప్రత్యేక ప్రతినిధి – సిరి న్యూస్ )

- పంతుళ్ళ ఓటుకు సపరేటు
- ఒక్కో ఉపాధ్యాయుడికి రూ.5వేల నగదు
- ప్రైవేట్ టీచర్లకు ముందుగానే పంపిణీ
- ప్రభుత్వ ఉపాధ్యాయులతో కూడా ఒప్పందం
- టీచర్స్ నియోజకవర్గ అభ్యర్థి బేరసారాలు
- అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న వైనం

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్స్ శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల్లో అభ్యర్థులు ఓట్ల వేటలో తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. ఎలాగ్కైనా ఓట్లను కొల్లగొట్టాలన్న కాంక్షతో అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఓటుకు నోటు రాజకీయాలకు తెరలేపారు. అందులో భాగంగా ఓ పార్టీకి చెందిన టీచర్స్ నియోజకవర్గ అభ్యర్థి ఏకంగా ప్రైవేట్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఓటుకు రూ.5వేల చొప్పున పంపకాలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. సదరు అభ్యర్థి ఇప్పటికే నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తనకు మద్దతునిస్తున్న టీచర్స్ యూనియన్ నాయకుల నేతృత్వంలో ఒక్కో ఓటుకు రూ.5వేల చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి ఇప్పటికే మంతనాలు సాగించి వారికి కూడా ఓటుకు రూ.5వేలు ఇవ్వడానికి ఒప్పుకొని వారికి కూడా పంపిణీ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.



## పార్టీలు ప్రభావితం చేసేనా..?

సాధారణంగా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలకు సంబంధం లేకుండా టీచర్స్ యూనియన్లకు చెందిన వ్యక్తినే ఎమ్మెల్సీగా ఎన్నుకోవడం జరుగు తుంది. అయితే ఈసారి పార్టీల నుండి అభ్యర్థులను నిలబెట్టడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందులో భాగంగానే పార్టీ తరపు ఓట్లు లేకున్నా టీచర్లను మభ్యపెట్టేందుకు ఓట్లను కొనుగోలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. అయితే టీచర్లలో చాలా వరకు పార్టీల మీద అభిమానం ఉన్నప్పటికీ ప్రత్యేకంగా తమ ఓట్లకు చెందిన ఎన్నిక కాబట్టి పార్టీల ప్రభావం ఎంతవరకు పనిచేస్తుందో వేచి చూడాల్సిందే. అయితే ఇందులో ట్విస్టు ఏమిటంటే మద్యం, నగదును తీసుకొని తాము ఎవరికి న్యాయం చేయాలో వారికే చేస్తామని చెబుతున్నట్లు సమాచారం.

## గెలవడమే లక్ష్యంగా...


ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే శాసనమండలి ఎన్నికలు స్కెతం అసెంబ్లీ ఎన్నికలను తలపి స్తున్నాయి. మేధావి వర్గాలు స్కెతం ఓటుకు నోటుకు నాంది పలికాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి జరుగుతున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎలాగ్కైనా గెలవాలన్న తపనతో డబ్బు, మద్యం పంపిణీ చేస్తుండడంతో సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత గల మేధావుల ఓట్లు అమ్ముడుపోతున్నాయి. టీచర్స్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 26వేల ఓటర్లు ఉండగా, అందులో ప్రైవేట్ ఉపాధ్యాయులు 4వేల వరకు ఉం టాయి. ఏ అభ్యర్థి అయినా సుమారు 7వేల ఓట్లు పొందగలిగితే విజయం సొంతమ్కెనట్లే. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఓ పార్టీకి చెందిన అభ్యర్థి ప్రైవేట్ ఉపాధ్యాయుల ఓట్లను పొందేందుకు ఓటుకు నోటు వ్యవహారం మొదలుపెట్టారు. కొన్ని యూనియన్ల లీడర్లను మచ్చిక చేసుకొని ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓట్లను స్కెతం పొందేందుకు బేరసారాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే పంపిణీ కార్యక్రమం జోరందుకున్నట్లు తెలుస్తోంది. రాత్రివేళల్లో ఇంటింటికి వెళ్ళి వారి ఓట్లను కొనుగోలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

---

# భారీగా తగ్గిన చికెన్, గుడ్ల ధరలు

సిరి న్యూస్, గుమ్మడిదల

**బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా చికెన్ తినే ప్రియులంతా సతమతమవు తున్నారు. మన పక్క రాష్ట్రంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకడం కోళ్లు చనిపోవడంతో మన రాష్ట్రంలో చికెన్ తినాలంటేనే ప్రజలు జంకు తున్నారు. సాధారణంగా చికెన్లు లభించే విభిన్న రకాల ఐటమ్స్ మరి ఇతర వాటిలో లభించకపోవడం తెలిసిందే కావున మాంసం ప్రియులకు చికెన్ తిని ప్రీతిపాత్రమైనది గత 10 రోజులుగా చికెన్ తినాలంటే జనం జంకుతున్నారు ప్రస్తుతం బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ వాటిని కొనలేని పరిస్థితి లో ఉన్నారని చెప్పవచ్చు బ్లడ్ ఫ్లూ వైరస్ ప్రభావంతో పౌల్ట్రీ యజమానులు, చికెన్ సెంటర్ యజమానులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**



గుమ్మడిదల, బొంతపల్లి పారిశ్రామిక వాడ ప్రాంతంలో చికెన్ మరియు కోడిగుడ్ల ధరలు భారీగా పడిపోయాయి. ప్రజలు చికెన్ తినేందుకు భయపడుతున్నారు. చికెన్ కొనడానికి కూడా ప్రజలు ఇష్టపడడం లేదు. దీనితో పారిశ్రామిక వాడ ప్రాంతం తో పాటు గ్రామీణ ప్రాంతాలలో చికెన్ షాపులు మూతపడుతున్నాయి అదేవిధంగా కోడిగుడ్లు తినాలనుకున్న ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు దీంతో చికెన్ కోడిగుడ్ల ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. 240 పలికిన చికెన్ నేడు 150 రూపాయలు కాగా 7 రూపాయలు అమ్మిన కోడిగుడ్లు 5 రూపాయలకు తగ్గుముఖం పట్టాయి. బర్డ్ ఫ్లూ వ్యాధి కనిపించక పోయినప్పటికీ పక్క రాష్ట్రాలలో ఈ ప్రభావం ఉండటం వలన పారిశ్రా మిక వాడ ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు అధిక సంఖ్యలో ఉన్నందువలన ఆ ప్రాంతం వారు చెప్పిన మాటలకు చికెన్ తినేందుకు భయపడుతున్నారు. నాన్ వెజ్ ప్రియులు ఎక్కువగా చికెన్ తినడానికి ఇష్టపడతారు. బంధువులు మిత్రులు వచ్చిన ఫ్రెండ్స్ కలిసిన పార్టీ చేసుకోవాలన్నా ఆదివారం నాడు చికెన్ ఉండాల్సిందే. బోర్డ్



ఫ్లూ వ్యాధి కారణంగా చికెన్ తింటే ఏమి అవుతుందో అనే భయంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

## భారీగా పెరిగిన మటన్ ధర రూ.కిలో 800..

చికెన్ సమస్య కారణంగా మటన్ ధర ఒక్కసారిగా కొండెక్కి కూర్చున ట్లుగా ఉంది. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ తినకపోవడం వలన మటన్ అమ్మే మాంసం దారులు కిలో ధర 700 నుండి 800 రూపాయలకు అమాంతం 100 రూపాయలు పెంచారు. 200 రూపాయలకు అమ్మే చేపలు అమాంతం 300కు పెరిగిపోయాయి. చికెన్ తినకపోవడం ను ఆసరాగా తీసుకొని మటన్ అమ్మే యజమానులు అధిక ధరను పెంచి విక్రయాలు చేపడుతున్నారు ఈ విషయంలో చాలామంది కొనలేని దుస్థితిలో తినలేని పరిస్థితిలో ఉన్నారు. అటు చికెన్ తినలేక అధిక ధర పెట్టి మటన్ కొనలేక మాంసం ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచి చెడు అన్ని రకాల మేకలను కోస్తూ మాంసం విక్రయిస్తున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు కనిపించడం లేదు